విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 7 సెప్టెంబరు, 2024. 4 పేజీలు

మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం : కమిషనర్

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చి నగం పంచాయితీ లో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది మున్సిపల్ కార్మికులకు మట్టి గణపతి విగ్రహాలను అంద జేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ఒక ప్రత్యేకత కలిగి ఉన్న పండుగ అని పేర్కొన్నారు. ప్రకృతిలో మమేకమయ్యే , పర్యావరణ సమతుల్యత కాపాడే సహజ సిద్ధమైన పూలు మొక్కలు, ఆకులతో పూజించే ఆచారం కలిగి ఉన్న పండుగ అన్నారు.. మట్టి గణపతి విగ్రహాలను తీసుకుని వొచ్చి ప్రతీ ఒక్కరూ పూజలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ లో మనం కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, తదితర మెటీరియల్ తో తయారుచేసే విగ్రహాల వలన పర్యావరణం కాలుష్యం అవుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గా మట్టి గణపతి విగ్రహాలను మాత్రమే పూజలు చెయ్యాలనీ తెలిపారు. మట్టి గణపతి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, ప్రతి సంవత్సరం మున్సిపల్ కార్మికులకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఇందులో భాగంగా నగర పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది కి మట్టి గణపతి విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు,ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం, పుట్టఎస్టేట్ వద్ద ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ నుపరిశీలించిన జిల్లాయస్పి జి.కృష్ణకాంత్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినయస్పి. పర్యావరణం పరిరక్షించేలా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను ఉపయోగించి, భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా, ఆనందంగా, నిబంధనలకు లోబడి వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్ నిమజ్జన ప్రదేశం వద్ద నిమజ్జనంనకు వచ్చే, పోయే వాహనాలకు వేరువేరుగా ఏర్పాటు చేస్తున్న దారులను, బారికేడ్లను,ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలను ఎస్పీ పరిశీలించారు. వినాయక చవితి పర్వదినం, విగ్రహ ప్రతిష్టాపన, ఊరేగింపు మొదలు, నిమజ్జనం పూర్తి అయ్యే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఇందుకు తగ్గట్టుగానే పోలీసుశాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక శాఖ,ఇతర ప్రభుత్వ విభాగాల సమన్వయంతో తగిన ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ట్రాఫిక్ డైవర్షన్ పైత్వరలోనే వెల్లడిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పి(అడ్మిన్) సౌజన్య, టౌన్ డిఎస్పి, చిన్నబజార్, నార్త్, సౌత్ ట్రాఫిక్సిఐలు, కమిటీనిర్వాహకులు ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

2025మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ మార్చి 2025 లోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎఎస్ పేట మండలంతెల్లపాడు గ్రామంలోని హౌసింగ్లే అవుట్ను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గృహ నిర్మాణ లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్లుత్వరగా పూర్తి చేసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2025 నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన1.0 హౌసింగ్ స్కీం పూర్తవుతుందని, ఈలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకు నేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని సూచించారు. హౌసింగ్ బిల్లులు సకాలంలో మంజూరు చేస్తున్నట్లు లబ్ధిదారులకు కలెక్టర్ వివరించారు. హౌసింగ్ లేఅవుట్లో విద్యుత్, మంచి నీటి సౌకర్యాలు కల్పించాలని, లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా పొదుపు రుణాలు మంజూరు చేయించాలని అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ కూడా తమ సొంతింటి కలను నిజం చేసుకు నేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగాకలెక్టర్ పిలుపు నిచ్చారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పిడి దయాకర్, తాసిల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాకాణి ఉద్దేశపూర్వకంగానే

ఆర్&ఆర్ కాలనీల నిర్మాణాల్లో జాప్యం: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరు, ధన లక్ష్మీపురం ప్రాంతంలో నేలటూరు వాసుల కోసం చేపట్టిన ఆర్ అండ్ కాలనీల నిర్మాణాలనుపరిశీలించిన సందర్భంగాసర్వేపల్లిశాసనసభ్యులు సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలను పరిశీలించి ఐదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆవేదనవ్యక్తం చేశారు.కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి అధికారులతో చర్చించడంతో పాటు స్టీల్ నాణ్యతపై ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్టీల్ క్వాలిటీ చెక్ చేయించి పనులు నాణ్యతతో చేయించాలని అధికారులకు ఆదేశం ఆదేశించారు. ఈసందర్భంగా ఆయనమీడియాతో మాట్లాడుతూ బొగ్గు ఆధారిత పవర్ ప్రాజెక్టుల కారణంగా వెదజల్లుతున్న కాలుష్యంతో నేలటూరు ప్రజలుచాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేలటూరు గ్రామస్తులకు మాదరాజు గూడూరు వద్ద309 ఇళ్లు,నేలటూరుపాళెంవాసులకు ధనలక్ష్మీపురం వద్ద 171 ఇళ్ల నిర్మాణానికి 2018 అక్టోబర్ లో శంకుస్థాపన చేశాంమాదరాజు గూడూరు వద్ద ఒక్కొ ఇంటి నిర్మాణానికి 30 అంకణాలు,ధనలక్ష్మీపురం వద్ద 25 అంకణాల స్థలం కేటాయించాంధనలక్ష్మీపురం వద్ద అంకణం రూ.2 లక్షలు, మాదరాజుగూడూరు వద్ద అంకణంలక్ష పలుకుతోంది ఒక్కో ఇంటిని రూ.17 లక్షలు వెచ్చించి 9.7 అంకణాల కట్టుబడి చేసేలా నిధులు మంజూరు చేశాంమొత్తంగా కట్టుబడికి102కోట్లువెచ్చిస్తున్నాం.ఇళ్ల స్థలాలవిలువ 220 కోట్లుమొత్తంగా రూ.320 కోట్ల విలువైన కాలనీలనునేలటూరు ప్రజలకు అందించబోతున్నాం జగన్మోహన్ రెడ్డిలాగా పల్లెల్లో 9 అంకణాలు,అర్బన్ ప్రాంతంలో 6 అంకణాలుఇరుకిరుకు స్థలాలను మేం ఇవ్వడం లేదు ఇళ్ల నిర్మాణం నాణ్యత విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశాను 2022లో ఎస్వీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనులను చెక్ చేసి నిర్మాణాలు నాణ్యతతోనే ఉన్నాయనితేల్చారుపెద్ద ప్రాజెక్టులో జరుగుతున్న నేపథ్యంలో చిన్నచిన్న డిఫెక్ట్స్ వచ్చినా రెక్టిఫైచేసినాణ్యతతొ పని జరిగేలా చూడాలన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మూడు పూట్లా తిని, కోట్లు రూపాయలు దోచేయడమే పనిగా పెట్టుకున్నాడు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఒక విధమైన దోపిడీ జరిగితే, సర్వేపల్లిలో కాకాణి కనుసన్నల్లో మరోవిధమైన దోపిడీ జరిగింది ఇకపై అలా జరగనివ్వంప్రతి పని విషయంలో నాణ్యత ఉండాల్సిందేపేదలకు మంచి జరగాల్సిందే జగనన్న పుణ్యానరాష్ట్రంమునిగిపోయింది. ఇప్పుడిప్పుడే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవస్థలు గాడిన పడుతున్నాయి.

థర్మల్ బూడిద, కాలుష్యంతో మగ్గుతున్న నేలటూరు

విశాలాంధ్ర-ముత్తుకూరు: థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు నుండి వెలువడే బూడిద, బొగ్గు, కాలుష్యం కారణంగా నేలటూరు ప్రజలు, పిల్లలు మగ్గిపోతున్నారని, సర్వేపల్లి సత్రం సభ్యులు శోభ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నేలటూరు పాలెం, నేలటూరు గ్రామం పునరావాస కేంద్రాల అయిన మాదరాజు గూడూరు, వావిలేటిపాడు పునరావాస కేంద్రాల్లో ఐదేళ్లుగా నిలిచిపోయిన పనులను ఇంజనీర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలటూరు గ్రామం చుట్టూ ఏపీ జెన్కో, సెయిల్, ఎన్సిసి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు. అయ్యాయని తెలిపారు. గ్రామం చుట్టూ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు రావడం వల్ల వాటి నుండి వెలువడే బొగ్గు బూడిద కాలుష్యం కారణంగా ఆ గ్రామాల ప్రజలు, పిల్లలు మగ్గిపోతు అనారోగ్యంతో బాధలను రూపిస్తున్నారని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ గ్రామాలను తరలించేందుకై నేలటూరు పాలెం లో ఉన్నవారికి 171 మందికి వావిలేటిపాడు వద్ద,నేలటూరు గ్రామంలోని 39 మందికి మాదరాజు గూడూరు వద్ద మొత్తం 480 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే మాదరాజు గూడూరు వద్ద 55 ఇల్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి చేసుకున్నాయి అన్నరు. అయితే వాటి నిర్మాణం క్వాలిటీ పరంగా ఇబ్బంది లేదని, అయితే రక్షణ లేనందువల్ల దొంగతనం జరిగి మెటీరియల్ దొంగలు ఎత్తుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఇటీవల ఇక్కడ జరిగిన నిర్మాణాలను చీఫ్ ఇంజనీర్స్, ఎస్వీ యూనివర్సిటీ వారు పరిశీలించి వెళ్లడం జరిగింది అన్నారు. వావిలేటి పాడు వద్ద మసకారులకు విలువైన భూమి 500 25 అంకణాలు చొప్పున ఇవ్వడం జరిగిందన్నారు, గ్రామంలోని వారికి మాదరాజు గూడూరు వద్ద 30 అంకణాలు వంతున ఇవ్వడం జరిగింది అన్నారు. ఒక్క ఇంటి నిర్మాణానికి 16 లక్షల 80 వేల రూపాయలను మంజూరు చేయించామన్నారు. సుమారు 10 అంటనాల ఇంటిని నిర్మించి ఇచ్చేందుకు పై నిధులను ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం రెండు లేఔట్లలో 32 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. వాగులేటిపాడు వద్ద ఎకరా 13 లక్షల చొప్పున 11 ఎకరాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అలాగే నాగరాజు గూడూరు వద్ద 30 ఎకరాలను ఎకరా తొమ్మిది లక్షలు వంతెన పరిహారం చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే నేడు విపరీతంగా రేట్లు పెరగడం వల్ల లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గత ఐదేళ్ల లో ఈ రెండు పునరావాస్ కేంద్రాలను మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పరిశీలించిన దాఖలాలు కూడా లేవన్నారు. ఒక్క అడుగు కూడా ముందుకు వేసి అభివృద్ధి చేయకపోవడం విచారకరమన్నారు. వాగులేటి పడవద్దు పది అడుగుల మేర లెవలింగ్ పనులు చేయాల్సి ఉందని ఆ మేరకు మట్టితో గాని గ్రావెల్ తో కానీ లెవెలింగ్ చేసే తప్ప పనులు చేసే పరిస్థితి లేదని అలాంటి వాటికి కూడా తాము అనుమతులు ఇచ్చి లెవలింగ్ పనులు చేయిస్తే తాము మట్టిని గ్రావెల్ అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నామని కాకాని విమర్శిస్తుండటం పరిపాటిగా మారింది అన్నారు. ప్రస్తుతం నిర్మాణ ఖర్చులు పెరిగాయని దానికి అనుగుణంగా రేట్లు కూడా పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి నిర్మాణ సంస్థకు న్యాయం జరిగేలా కూడా చేస్తామని, అలాగే భవనాల నిర్మాణ క్వాలిటీలో ఏ మాత్రం తగ్గకుండా నిర్మించాలని ఆయన నిర్మాణ సంస్థకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మే సురేంద్ర, ముత్తుకూరు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, ఆలూరు విష్ణువర్ధన్ రావు, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,సతీష్ నాయుడు, కుంచాల విజయభాస్కర్, పడాల నర్సారెడ్డి, మునుకూరు మురళీధర్ రెడ్డి, రవి, కావలి విజయ్ కుమార్, ఈశ్వరయ్య, తీపి గూడూరు నాయకులు చిన్న బాబు రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , నేలటూరు పాలెం జనార్దన్ , శోభన్ ,బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీపారెడ్డి వంశీధర్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, సంపత్ , జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు

విశాలాంధ్ర - ఉలవపాడు :వినాయక చవితి నేపథ్యంలో మండల పరిధిలో భారీగా గణనాథులు కొలువు తీరుతున్న సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని జరిగే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా పోలీసు ఉన్నతాధికారులు నిమజ్జన ప్రదేశాలను పరిశీలించారు నిమజ్జనం జరిగే సమయం యొక్క సాధ్యాసా ధ్యాలను అక్కడ పరిస్థితిని అవగతం చేసుకొని రేపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానికులకు సూచనలు సలహాలతో పాటు మెరైన్ సిబ్బందిని అప్రమత్తం చేశారు ఈ కార్యక్రమంలో కందుకూరు డిఎస్పి శ్రీనివాసరావు సివెంకటేశ్వర్లు ఉలవపాడుఎస్సైఅంకమ్మ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర :-మనుబోలు: పోష్టాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భిణీలు బాలింతలు చిన్నారులు ప్రభుత్వం అందజేస్తున్న పోష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనుబోలు ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ కోరారు. పోష్టికాహార మాసోత్సవాలు భాగంగా శుక్రవారం మనుబోలు మండలం కొలను కుదురు అంగన్వాడి కేంద్రం లో సూపర్వైజర్ సిహెచ్ రమణమ్మ ఆధ్వర్యంలో పోష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ టీచర్ సీతారాములు, అంగన్వాడి కార్యకర్తలు: కల్పన,రమణమ్మ, వెంకట రమణమ్మ, గర్భవతిలు, బాలింతలు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో రాష్ట్ర స్థాయి త్రీ ఏ సైడ్ వాలీబాల్ పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర -కావలి: త్రీ ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలు ఉదయం 7 గంటలకు స్థానిక కావలి డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో ఒకటవ త్రీ ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలు ఏపీ త్రీ ఏ సైడ్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు 9 జిల్లాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20, నుంచి 22 తేదీల వరకు మహారాష్ట్ర శిరిడి ఆత్మ మాలిక్ స్టేడియం ఆవరణలో జాతీయ స్థాయి పోటీలు, త్రీ ఏ సైడ్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరుగుతాయి ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జెట్ నుంచి ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్ష మరియు కార్యదర్శి సురేష్ రెడ్డి మరియు మురళి పత్రిక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోటీలను ముందుగా డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడ , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.వీ రావు మరియు కొక్కిరాల సంజీవకుమార్, అధ్యక్షుడు కాపు సం ఘం, ప్రకాశం జిల్లా, పాలెం. సురేష్ బాబు, కందు కూరి రాంబాబు,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

చేయి చేయి కలుపుదాం విపత్తును ఎదుర్కొందాం: కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి: విజయవాడలోని 7వ డివిజన్ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహాయక చర్యలు ను పర్యవేక్షిస్తూ ముంపు బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేస్తూ, జరిగిన నష్టాన్ని పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. శుక్రవారం ఏడవ డివిజన్ తో పాటు 62వ డివిజన్లో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ఇలాంటి దారుణమైన సంఘటనలు జరిగినప్పుడు చేయి చేయి కలిపి కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వరదల విరాళాలు ద్వారా దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జరిగిన నష్టం అంచనాలకు అందే విధంగా లేదని తెలిపారు. బాధితులు బోరున విలపిస్తూ తమ బాధలను చెప్పుకున్నారు. వరద ఉధృతి నుండి ఇప్పుడిప్పుడే చేరుకుంటున్న విజయవాడ వాసుల కష్టాలు తీరాలంటే సంవత్సరాలు పడుతుందన్నారు. జరిగిన విపత్తును ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ప్రధాన కార్యాలయ ప్రతినిధులు మాలేపాటి చైతన్య, శ్రీ కనకదుర్గాదేవి మాజీ ఈవో ప్రస్తుత సెక్రటరీ సూర్యకుమారి ఐఏఎస్ ఏడవ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ పడమటి సతీష్ బెల్లంకొండ రమణ, సాయి సాత్విక్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాస్, మన్నెం మధు రెడ్డి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దోమకొండ రవికుమార్ మాజీ కార్పొరేటర్ దోమకొండ రత్నాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ జనరల్ సెక్రెటరీ రేపాకుల శ్రీనివాస్ మహిళ ప్రెసిడెంట్ కోటా శివలక్ష్మి ఉదయగిరి నియోజకవర్గం నుండి టీడీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, దుత్తలూరు మండలం మాజ ఎంపీపీ శ్రీకుర్తి రవి, తుమ్మల కిరణ్ బాబు, శ్యామ్ స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోని ట్రంక్ రోడ్డు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ శ్రీ వెంకటరమణ షాపి, శ్రీ శ్రీ ఏజెన్సీ ఆంధ్ర ప్రదేశ్ పేపర్ ల మర్చంట్ సోషల్ స్టేషన్ సౌజన్యంతో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక వెంకటరమణ షాపి నందు ఎనిమిదివేల విగ్రహాలనునగరంలోని పలు పాఠశాలవిద్యార్థులకుపంపిణీని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారిఎం సుస్మిత, నెల్లూరు నగరంలోని ఐటి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, యూనియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ వి మోహన్ రావు, టీవీఎస్ కళ్యాణ్ సదన్ ఫౌండర్ ట్రస్ట్ సర్వేపల్లి అజయ్ కుమార్ లు ప్రారంభించారు. ఈసందర్భంగాపంచాయతీరాజ్శాఖఅధికారిని స్మిత ,మాట్లాడుతూ పర్యావరణం పౌరుల బాధ్యత దీనిని భావి భారత పౌరులకు ఇప్పటినుంచి నేర్పించే విధంగా అధినేత శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు మట్టి వినాయక విగ్రహాలను తమ ఇంటిలోనే కుండీలలో నిమజ్జనం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణం పై అవగాహన పెంచేందుకు మట్టి వినాయక విగ్రహాలను గత ఎనిమిది సంవత్సరాలుగా నెల్లూరు నగరంలోపంపిణీ నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీ ఏజెన్సీ అధినేత శ్రీపతి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర- ముత్తుకూరు: పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఐసిడిఎస్ ముత్తుకూరు సెక్టార్ సూపర్వైజర్ అమ్మనమ్మ, పంటపాలెం సెక్టర్ సూపర్వైజర్ శుభములు తెలిపారు. శుక్రవారం పౌష్యకాహార మాస ఉత్సవాల సందర్భంగా పంటపాలెం సెక్టర్ పరిధిలోని కోళ్ల మిట్ట, ముత్తుకూరు సెక్టార్ పరిధిలోని చలివేంద్రం అంగన్వాడీ కేంద్రాలలో కౌశికాహార మాస ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. చలివేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ అమ్మనమ్మ మాట్లాడుతూ మానవ శరీరం శాఖాహారంతో కూడుకున్న శరీరం అని గతంలో అనేకమంది మహర్షులు చెప్పి ఉన్నారని తెలిపారు. శాఖాహారం పెద్దగా ఖర్చుతో కూడుకున్నది కూడా కాదని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భవతులు కిషోర్ బాలికలు తప్పనిసరిగా ఆహారంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు నాగమణి, హెల్పర్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోళ్ల మిట్ట అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు ఈ పౌష్టికాహార మాస ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమకు అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కాయకూరలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రత కూడా ఉండాలని ఆమె సూచించారు. సామూహిక సీమంతల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు మంజుల, పోలమ్మ, సుజన, రూతు, ఏఎన్ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.A. 1/2021 in O.S. 18/2015

చెన్నంశెట్టి శశికుమార్ --D.H.R.

Vs

అమ్మనబ్రోలు మస్తానమ్మ మరియు ఇతరులు -- J.D.Rs

To : R2 : కాకాని వెంకట రమణమ్మ, భర్త మాలకొండయ్య హిందువు, గృహిణి, R/o ఇందిరా కాలనీ, కావలి టౌన్, నెల్లూరు జిల్లా.

R5 : అమ్మనబ్రోలు మురళీధర్ చక్రాణి, తండ్రి (లేట్) అచ్చయ్య R/o తాడుకిల బజార్, నెల్లూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు E.P. నందు మీకు కోర్టువారి నుండి or 21 R 34 CPC నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేసియున్నారు. కావున కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా or 21 R 34 CPC నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా 13-09-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కాని లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది : 13-09-2024

R.V.Nageswara Sastry, Advocate
Markapur- 523 316. A.P.
Cell : 9490442468, 9849323181

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

(CIN: L05005AP1990PLC011276)

రిజిస్టర్డ్ ఆఫీస్ : వెంకన్నపాలెం గ్రామం, టి.పి. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, ఏపీ, పిన్-524 002
ఫోన్: 88976 28787, Email : cs@sharatindustries.com, వెబ్‌సైట్: www.sharatindustries.com/

వీడియో కాన్ఫరెన్స్/ఇతర దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా నిర్వహించబడు 34 వార్షిక సాధారణ సమావేశానికి సంబంధించిన నోటీసు మరియు ఈ-వోటింగ్‌పై సమాచారం

తేదీ: 22 జూలై, 2024 నాటి ఏజీఎం నోటీసులో పొందుపరచిన వ్యాపారాల నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసీ")/ఇతర దృశ్య, శ్రవణ మాధ్యమాల ("ఓఏవీఎం") ద్వారా **సోమవారం, 30 సెప్టెంబరు, 2024**న ఉ॥ **11.00** గంటల (ఐఎస్‌టీ)కు 34వ సర్వసభ్య సమావేశం ("ఏజీఎం") నిర్వహించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే నిబంధనలు మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క నిబంధనలు, తేదీ: 25 సెప్టెంబర్ 2023 ఎంసీఏ తాజా సర్క్యులర్ 09/2023 మరియు సెబీ 23 అక్టోబరు 2023న జారీ చేసిన సర్క్యులర్ నెం.సెబీ/హెచ్‌ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఓడి-2/పి/సిఐఆర్/2023/167 కు అనుగుణంగా ఏజీఎం నిర్వహించబడును.

బోర్డుల నివేదిక, ఆడిటర్ల నివేదిక మరియు ఇతర పత్రాలతో పాటు 34వ ఏజీఎం నోటీసు మరియు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక నివేదికలను 30 ఆగస్టు, 2024 నాటికి కంపెనీ/ఆర్‌టీఏ/డిపాజిటరీలు వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకున్న సభ్యులకు 06 సెప్టెంబర్ 2024న కేవలం ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంపడమైనది.

కంపెనీల (నిర్వహణ మరియు పాలన) నిబంధనలు, 2014 యొక్క నిబంధన 20తో చదివే కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 108 మరియు సెబీ (ఎల్‌ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 కు అనుగుణంగా ఈ కంపెనీ ఇ-వోటింగ్ సౌకర్యం (రిమోట్ ఇ-వోటింగ్ మరియు ఏజీఎం వద్ద ఇ-వోటింగ్) అందించడానికి సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) యొక్క సర్వీసులను నియోగం చేసింది.

సభ్యులకు తదుపరి ఇంకా మేము తెలియజేయునది ఏమంటే:

1. ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయడానికి అర్హత గల సభ్యులను నిర్ణయించడానికి కటాఫ్ తేదీ **శుక్రవారం, 20 సెప్టెంబర్ 2024.** రిమోట్ ఇ-వోటింగ్ **శుక్రవారం, 27 సెప్టెంబర్ 2024** నుండి ప్రారంభమయ్యి 03 (మూడు) రోజుల పాటు (ఉదయం 9.00 ఐఎస్‌టి) మరియు 29 సెప్టెంబర్ 2024 ఆదివారం (సాయంత్రం 5.00 ఐఎస్‌టి)కి ముగుస్తుంది.
2. సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా ఏజీఎంలో పాల్గొనవచ్చు, కానీ ఏజీఎంలో మళ్లీ ఓటు వేయడానికి అనుమతించబడరు. ఒకవేళ, సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్‌లో అలాగే ఏజీఎంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసినట్లయితే, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వేసిన ఓటు మాత్రమే పరిగణించబడుతుంది.
3. ఈ నోటీసు పంపిన తర్వాత కంపెనీ షేర్లను పొందిన మరియు కట్-ఆఫ్ తేదీ అంటే 20 సెప్టెంబర్ 2024 నాటికి షేర్లను కలిగి ఉన్న ఎవరైనా నోటీసులోని ఇ-ఓటింగ్ సూచనలను పరిశీలించవలసిందిగా అభ్యర్థించడమైనది. అయితే, రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఇప్పటికే ఎన్‌ఎస్‌డిఎల్‌తో నమోదు చేసుకున్నట్లయితే, ఓటు వేయడానికి ఇప్పటికే ఉన్న ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.
4. ఏజీఎం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ కోసం సూచనలతో కూడిన నోటీసు వార్షిక నివేదికతో జతచేయబడింది, ఇది కంపెనీ వెబ్‌సైట్ www.sharatindustries.com మరియు సీడీఎస్‌ఎల్ యొక్క ఇ-ఓటింగ్ వెబ్‌సైట్ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com అందుబాటులో ఉంది.
5. ఇ-వోటింగ్ ప్రక్రియను న్యాయంగా, పారదర్శకంగా పరిశీలించడానికి కంపెనీ స్క్రూటినైజర్‌గా ఎం/ఎస్. బిపి & అసోసియేట్స్ (ఎంటిటీ ఐడి: 83104) ప్రాక్టీసింగ్ కంపెనీస్ సెక్రటరీస్, చెన్నై, యొక్క భాగస్వామి అయిన శ్రీ సి. ప్రభాకర్‌ను నియమించింది.
6. ఏజీఎం ముగిసిన 2 పని దినాలకు మించి ఆలస్యం కాకుండా స్క్రూటినైజర్ యొక్క నివేదికతో పాటుగా ప్రకటించిన ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్‌లో ఉంచబడతాయి. అదేవిధంగా బీఎస్ఇ లిమిటెడ్‌కు తెలియజేయబడతాయి.
7. ఏజీఎంకు హాజరవడం మరియు రిమోట్ ఇ-వోటింగ్‌కు సంబంధించి ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల లేదా సమస్యల కొరకు దయచేసి www.evotingindia.com వెబ్‌సైట్‌లో 'హెల్ప్' సెక్షన్ కింద అందుబాటులో ఉండే ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (ఎఫ్‌ఏక్యూ)ను చదువగలరు. లేదా శ్రీ రాకేష్ దాల్వీ (022-23058542) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ 1800225533, E-mail: helpdesk.evoting @cdslindia.com or to Cameo Corporate Services Limited (RTA) (E-mail: investor@cameoindia.com కు పంపగలరు.

(బోర్డ్ ఆదేశం ద్వారా)

శరత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/- ఎం. బాల మురుగన్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియెన్స్ ఆఫీసర్
ఎ.సం: ఏ66115

తేదీ : 06, సెప్టెంబరు 2024
ప్రదేశము : చెన్నై

వరద బాధితులకు రిటైర్డు రెవెన్యూ ఉద్యోగులు ఆర్థికసాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం నెల్లూరుజిల్లా రిటైర్డు రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. కలెక్టర్ చాంబర్లో సీఎం సహాయనిధికి రూ.1,10,116 చెక్కును జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు అందించారు. అలాగే అసోసియేషన్ ట్రెజరర్ సంబూరు మస్తానయ్య మరో రూ.15వేల చెక్కును సిఎంఆర్ఎఫ్‌కు జమ చేయాలని కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా వరదబాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యం నరసింహులు, ప్రధాన కార్యదర్శి దూర్జటి వెంకట సుధాకర్‌రావు, ట్రెజరర్ సంబూరు మస్తానయ్య, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్‌రావు, వి.కృష్ణారావు, రామలింగే శ్వరరావు, అక్కరాజు మధుసూదన్‌రావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీహెల్త్ కేర్ ప్రొవైడర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ రూట్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డు, గౌతంనగర్ లోని హరిత వృద్ధాశ్రమం నందు శుక్రవారం, మూడు నెలలకు సరిపడు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని అన్నారు. వృద్ధులు బరువు కాదని, వారిని చూడడం బాధ్యతని ఆయన అన్నారు. వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబం రావడం వలన వృద్ధులను అనాధాశ్రమాల పాలు చేస్తున్నారని ఇదిచాలా ఆవేదన కలిగిస్తుంది అన్నారు. సమాజానికి, కుటుంబానికి దశ, దిశ నిర్దేశించేది వృద్ధులేనని పేర్కొన్నారు. మనం మన తల్లిదండ్రులను చూస్తేనే మన పిల్లలు మనని చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా,రహమాన్ పాల్గొన్నారు.

అమ్మపేరుతో ఓమొక్క నాటుదాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొడంగవే కమాండింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ ఆధ్వర్యంలో "అమ్మ పేరుతో ఓ మొక్క నాటుదాం" అను కార్యక్రమం భక్తవత్సల నగర్ లోని కేవిన్. ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నుంచి కరెంట్ ఆఫీస్ కూడలి నెల్లూరుగాయత్రీ నగర్ రిత్విక్ ఎన్ క్లేవ్ మెంట్ మునిసిపల్ వాటర్ ట్యాంక్ వరకు ర్యాలీ నిర్వహించబడింది. పచ్చని మొక్కలను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మనఆరోగ్యానికి ఆయువుపట్టు చెట్లు,చెట్లే లేకుంటే ప్రాణి కోటికి మనుగడే లేదుమొక్క లెక్క ప్రాధాన్యతని తెలియజేస్తూ కేడేట్లు నినాదాలు చేశారు. అనంతరం అక్కడ గల మునిసిపల్ పార్క్ నందు ఇరవై ఐదు మొక్కలను ఎన్సిసి క్యాడెట్లు నాటారు. ఈసందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, పర్యావరణ పరిరక్షణ ఒక సామాజిక బాధ్యత అని, చెట్లు తమ జీవిత కాలంలో కొన్ని కోట్ల రూపాయల విలువచేసే ప్రాణవాయువును జీవరాశికి ఉచితంగా అందజేస్తుందని స్వార్థ త్యాగానికినిలువెత్తు నిదర్శనం చెట్లు అని, మొక్కలను నాటిపెంచి పెద్ద చేయవలసిన బాధ్యత ఒక్కరి మీద కలదని, లేకుంటే ప్రాణికోటి లేదని, సకాలంలోవర్షాలు కురవాలంటే చెట్లే ఆధారమని కరువు కాటకాలను నివారించాలంటే మొక్కలను విరివిగా పెంచవలసిన ఆటువంటి అవసరంఎంతైనాఉందని, ప్రజలను నిత్యం చైతన్యవంతం చేసేందుకే ఎన్సిసి ఆధ్వర్యంలో పలు సామాజికసేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను బాల్యం నుంచే విద్యార్థులలో పెంపొందింపచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కొండూరు రవీంద్రయ్య, ఎన్సిసి క్యాడేట్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై గర్భిణీ, బాలింతలకు అవగాహన

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని చిలకపాడు అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు నూర్జహాన్, జ్యోతి మాట్లాడుతూ ప్రతి రోజు మనం తినే ఆహారం లో తప్పనిసరిగా పౌష్టికాహార పదార్థాలు ఉండేలా చూడాలని వాటి ప్రయోజనాలపై గర్భిణీ, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గర్భిణీ, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర -ముత్తుకూరు: మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకో ఓవాల్సిందేనని ముత్తుకూరులోని మూడు మసీదు కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముత్తుకూరు లోని పెద్ద మసీదు నుండి ర్యాలీగా బయలుదేరి మండల్ ఆఫీస్ వరకు రావడం జరిగింది. అనంతరం ముస్లిం మైనార్టీలను ఉద్దేశించి మైనారిటీ నాయకులు షఫీ ఉల్లా మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ వలన మైనారిటీ లందరూ అభద్రతా భావంతో ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభద్రతా భావాలను తొలగించాల్సిన అవసరం ఉందని దానికోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలపై గత పది సంవత్సరాల నుంచి ముస్లింలపై హిజాబ్, హలాల్, తినే తిండి, కట్టు కునే బట్ట ఇలా ప్రతి దానిపైన కూడా కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాలుగా దాడులు సాగిస్తుందని, ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణలు తీసుకువచ్చి మసీదుల నిర్వహణల కోసం పెద్దలు ఇచ్చిన భూములను కూడా బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు లాగేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఈ బిల్లు ఉన్నదని వీటిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, మసీదు కమిటీల సభ్యులు మన్నాన్, మౌలానా సనవుల్లా, అబ్దుల్ కరీం, ఫరీద్, జన్నత్ హుస్సేన్, ఫయాజ్, ఖాజా, ఇందాదుల్లా , అతావుల్లా, అక్బర్ పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ఎస్‌లో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం గోనుపల్లె గ్రామంలోని జడ్పీ హైస్కూల్ పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య ఎస్. నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్క రించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి వేడుకలను పుర స్కరించుకొని పాఠశాలలో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కె. పరంధామయ్య జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయులతో కలిసి అవార్డు గ్రహీత పరందమయ్య సహ ఉపాధ్యాయులతో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు, దేవి వి.సుధాకర్ భాగ్యలక్ష్మి, కె. శేషగిరిరావు, కె. వెం కటేశ్వర్లు, పి. అనిల్ కుమార్, గౌస్ మొహిద్దీన్, తెగచర్ల గ్రామం లోని యూపీ పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ రావు, కోటేశ్వరరావు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

తాహసిల్దార్‌ను కలసిన వైకాపా సర్పంచులు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం పలు గ్రామాల సర్పంచులు మనుబోలు తాహసిల్దార్ ను శుక్రవారం కలిశారు బండేపల్లి సర్పంచ్ ఆవుల వెంకట రమణయ్య, కాగితాల పూరు సర్పంచ్ చెముదు గుంట ఏడుకొండలు, కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, చేరుకుముడి వైకాపా నాయకులు కరీముల్లా తదితర నాయకులు మనుబోలు మండల తహసీల్దార్ సిహెచ్. సుబ్బయ్య ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తాహసిల్దారును పరిచయం చేసుకొని పలు విషయాలపై చర్చించారు. వారితోపాటు ఆయా గ్రామాల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు హ్యాండ్స్ ఆన్ చేయూత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బుడమేరు వాగు వరద వృద్ధితి పెరగడంవల్ల విజయవాడ నగరంలో ఎన్నో ప్రాంతాలు నీట మునిగాయి. ఎంతోమంది తాత్కాలికంగా నిరాశ్రయు లయ్యారు. మూగజీవులు ఎన్నో చనిపోయాయి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి రోజు నుంచి ఎన్నో సహాయక కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శ మూర్తిగా నిలిచారు. ఈ క్రమంలో ఆయన కార్య దీక్షను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది స్వచ్ఛందంగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా నెల్లూరు నగరానికి చెందినహాండ్స్ ఆన్ ఫౌండేషన్ విజయవాడవరద బాధితులకు వారి వంతు సహాయంగా వరద బాధితుల కొరకు 500 రస్క్ ప్యాకెట్స్ నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో ఉన్నటువంటి డి.ఎస్.ఓ ఆఫీస్ నందు అందించి హ్యాండ్స్ ఆన్ ఫౌండేషన్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డి రమేష్, వాలంటీర్స్ శ్రీహరి, కళ్యాణ్, ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి: సీఐ

విశాలాంధ్ర-ఉదయగిరి: పోలీస్ సర్కిల్ పరిధిలోని ఉదయగిరి సీతారాంపురం వరికుంటపాడు దుత్తలూరు మండలాలకు చెందిన ప్రజలు వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా సంతోషంగా జరుపుకోవాలని స్థానిక సీఐ ఎన్ వెంకట్రావు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల పరిధిలో 74 విగ్రహాలు ఏర్పాటుకు అనుమతులు కోరారని తెలిపారు సింగల్ విండో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొనిని వారు ఆయా పోలీస్ స్టేషన్లో అనుమతి కోసం అర్జీ పెట్టుకుంటే పోలీసులు అనుమతి ఇస్తారని తెలిపారు. విగ్రహం ఏర్పాటు నుంచి నిమర్జనం వరకు పోలీసు వారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తారన్నారు ప్రశాంతంగా సంతోషంగా వినాయక చవితిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు

ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

విశాలాంధ్ర:- మనుబోలు: గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఏఈ అహ్మద్ సుమారు 5000 రూపాయల విలువచేసే బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్లను హెడ్మాస్టర్‌కి అందజేశారు.మారుతి షోరూం గూడూరు వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె డేవిడ్‌ని ఘనంగా సత్కరించారు.స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పాఠశాలలో చురుకుగా పనిచేసే తెలుగు ఉపాధ్యాయులు సిహెచ్. మల్లికార్జున రావును సన్మానించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సైన్స్ ఉపాధ్యాయుడు ఎం.రాదయ్య ,గణిత ఉపాధ్యాయుడు కె మురళీధర్ రెడ్డి,తెలుగు ఉపాధ్యాయిని ఏ. అన్నపూర్ణను ఘనంగా సత్కరించడం జరిగింది.

ఉత్తమ సేవకు అవార్డులు

విశాలాంధ్ర -కావలి: ఉపాధ్యాయులు దినోత్సవ సందర్భంగా నలంద స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. నలంద సీబీఎస్ నందు దన్యాసి వెంకటే శ్వర్లు, నలంద కాన్సెప్ట్ నందు సునీత దేవి లకు అప్సామా వారిచే నలంద ప్రథమ బ్రాంచ్ నందు ఎమ్‌డి మజహర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ ఉపాధ్యా యులు ధన్యాసి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు సునీత దేవి అవార్డు లు అందుకున్నారు. వెంకటేశ్వర్లు మరియు సునీత దేవి లను శాలువాలతో సత్కరించి అవార్డులను అందచేశారు. నలంద ఎం డి మజహర్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థిని లకు మంచి క్రమశిక్షణ తో చదువు తో పాటు, ఆట,పాటలను అందించాలని ఉపాధ్యాయులకు వివరించారు. నలంద స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు కు అవార్డుల రావడం తో వెంకటేశ్వర్లు మరియు సునీత దేవిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద డైరెక్టర్ వసీం,ఫహీం, సీబీఎస్ ప్రిన్సిపాల్ ఉమ ,కాన్సెప్ట్ ప్రిన్సిపాల్ షఫీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం కోటంరెడ్డి దంపతులు విరాళం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వరద బాధితుల సహాయార్థం సీఎం చంద్రబాబుకు 10లక్షల చెక్కు అందజేసిన కోటంరెడ్డి దంపతులు. విజయవాడ కలెక్టరేట్ లో ఎన్బీకే సేవాసమితి తరపున కోటంరెడ్డి ఐదులక్షలు, కోటంరెడ్డి సంధ్యా మరో ఐదులక్షలు చంద్రబాబుకు అందజేశారు. ఈసందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ వరదబాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాతికేళ్ల యువకుడిలా పని చేస్తున్నారంటూ కోటంరెడ్డి కితాబు రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే చంద్రబాబు నాయుడు వరద బాధితులకు అండగా ఉండేందుకు అహర్నిశలు శ్రమిస్తు న్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ బీ కే సేవాసమితి కన్వీనర్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిద్దరిని అభినందించారు. మీలాగే అందరూ ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.మీ ఆలోచన అందరినీ స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రశంసించారు.అనంతరం కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ హుదూద్ లాంటి భారీ విపత్తునే చంద్రబాబు నాయుడు హ్యాండిల్ చేశారని. విజయవాడ వరదలను కూడా సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటుప్రజలకు అండగా నిలిచారని ఆయన అన్నారు. బాలయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామనిఇప్పుడు పదిలక్షల రూపాయల చెక్కునువరద బాధితుల సహాయార్థం అందించామని అన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన బ్రహ్మదేవం తెలుగు ఉపాధ్యాయుడు కొండ మురళి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో ఆయనని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తానియా మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దంలోనూ, ప్రోత్సహించడంలోనూ కొండ మురళి ఎంతో ప్రాధాన్య ఇస్తాడని ఆమె తెలిపారు. తమ పాఠశాల ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడికి ఎంపిక కావడం పట్ల తోటి ఉపాధ్యాయులు కూడా కొండా మురళిని అభినందించారు. కొండ మురళి గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదవ తరగతిలో తెలుగు సబ్జెక్టు నందు 100 కు 100 మార్కులు తెచ్చుకున్న ఇద్దరు విద్యార్థులకు సన్మానం చేసి వారికి బహుమతులను అందజేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా జరుపుకుందాం :బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు: రేపటి నుంచి ప్రారంభమవుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలను సాంప్రదాయబద్ధంగా, వైదిక వేద పరంపరగా మాత్రమే జరుపుకోవాలని జిల్లా బిజెపి నేత బోలా శ్రీను పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడతో మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రసన్నం చేసుకునేటువంటి పూజలను చేసి ఆచార సంప్రదాయాలను గౌరవిద్దామన్నారు. భక్తి పూర్వక వాతావరణం లో గణపతి నవరాత్రులు జరుపుకోవాలన్నారు.

కలెక్టర్‌కు వరద సాయం అందించిన సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : వరద బాధితుల సహాయార్థం అనుమసముద్రంపేట మండల సచివాలయాల సిబ్బంది తమ దాతృత్వం చాటుకున్నారు. శుక్రవారం అనుమసముద్రంపేట పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ కు10 వేల రూపాయలు చెక్కును సచివాలయ ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని వరద బాధితులకు తమ వంతు సాయం చేసిన సచివాలయ ఉద్యోగులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పిడి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్ కుమార్,ఎంపీడీవోశ్రీనివాసరావు, సర్పంచ్ జిలాని భాష తదితరులు ఉన్నారు.

జిల్లా ప్రజలకు వేమిరెడ్డి దంపతుల
వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : విఘ్నాలను తొలగించేవినాయకుడి ఆశీసులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని నెల్లూరు పార్లమెంట సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం వినాయకచవితి సందర్భంగా ప్రజలను,కూటమి నాయకులకు కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.(పజలు తలపెట్టే ప్రతికార్యం గణపయ్య ఆశీర్వాదంతో విజయవంతం కావాలని, పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరారు.

ఎన్టీయార్ యూనివర్శిటీకి
పేరు మార్చినప్పుడు రాజమోహన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు:కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు సృష్టించిందనిఎందరినో పొట్టనపెట్టుకుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు. ఎన్టీయార్ యూనివర్శిటీకి పేరు మారిస్తే స్పందించిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి చంద్రబాబును తిట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారుమేకపాటి గౌతమ్ రెడ్డి మంచివాడని మీరు సర్టిఫికేట్ ఇవ్వడం కాదని ప్రజలు ఇవ్వాలని ఆయన అన్నారు. సంగం బ్యారేజికి అత్యధికంగా నిధులిచ్చి70 శాతం పూర్తి చేస్తేవైసీపీ ప్రభుత్వంలో గౌతమ్ రెడ్డి పేరు పెట్టారని ఆయన మండిపడ్డారు.విజయవాడ వరద బాధితులకు ప్రశాంతినగర్ 3వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వంద బియ్యం బస్తాలు తీసుకెళ్తున్న ఆయన ప్రారంభించారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ.. విజయవాడ వరదలతో అతలాకుతలం అయితే.. బాధితులకు అండగా ఉండాల్సిన జగన్ బురద రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు కష్టాల్లో ఉంటేవారి దగ్గరకు వెళ్లి వెకిలి నవ్వులు నవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న సహాయక చర్యల వల్ల భారీ ప్రాణ నష్టంతప్పిందని వినూత్నంగా డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచి నీరు అందించామని ఆయన అన్నారు. బాధితుల కోసం అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటూ ఉంటే జగన్ మాత్రం సిగ్గు లేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హుదూద్ ని హ్యాండిల్ చేసిన చంద్రబాబు విజయవాడను కూడా గాడిలో పెడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక అనురధ, కోకు రమణయ్య, కాకర్ల గోవర్ధన్, పాతూరు శైలజ, మళ్ళీ, కృష్ణ, మధు రెడ్డి,శ్రీనివాసులు,తులసి పాల్గొన్నారు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని నక్షత్ర ఐఐటి . జేఈఈ అకాడమీలో ఉపాధ్యాయ దినోత్సవం ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నక్షత్ర డైరెక్టర్ పి. శ్రీనివాస్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కంచర్ల రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామయ్య మాట్లాడుతూ, కందుకూరు పట్టణంలో నక్షత్ర అకాడమీ స్థాపించిన అనతి కాలంలోనే అత్యద్భుత ఫలితాలను సాధించి, ల్యాండ్ మార్క్ గా నిలిచిందన్నారు. డైరెక్టర్ పి. శ్రీనివాస్ అంకితభావంతో, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే తన ప్రధాన ప్రాధాన్యంగా ముందుకు సాగడం అభినందనీయమని ఆయన ఉద్ఘాటించారు. పి. శ్రీనివాస్ ఆది నుండి క్రమశిక్షణ కలిగిన అధ్యాపకుడని, సమయం విలువ తెలిసిన వారని డాక్టర్ రామయ్య అన్నారు. అనంతరం డైరెక్టర్ పి. శ్రీనివాస్ కంచర్ల రామయ్యను దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్స్ టీచర్ బల రామకృష్ణమూర్తి, నక్షత్ర ఐఐటి, జేఈఈ అకాడమీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమశిల జలాశయం అప్రాన్ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - అనంతసాగరం : సోమశిల జలాశయం దిగువున జరుగుతున్న ఆఫ్రాన్ పనులను సిపిఎం జిల్లా రైతు సంఘం,కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమశిలప్రాజెక్టు వద్ద ఆఫ్రాన్ పనులు వేగవంతంగా జరగకపోవడం బాధాకరమన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి రామనాయుడు, దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జలాశయ అప్రాన్ పనులను స్వయంగా సమీక్షించిన పనులు జరగడంలో వేగవంతం కాలేదని అన్నారు. డెల్టాకు నీరు వదిలే డైవర్షన్ వాల్ పూర్తిగా దెబ్బతిని ఉన్న దానిని మాత్రం ఇప్పటి వరకు నిర్మించలేదని నెల్లూరు జిల్లా రైతాంగం ప్రజల భవిష్యత్తు సోమశిల జలాశయం మీద ఆధారపడి ఉన్నదని పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. అలాగే 11వ నంబర్ గేటు దెబ్బతిని ఉన్నదని దాన్ని మరమత్తులు చేయాలని లేకుంటే వరదలు వచ్చిన సమయంలో గేటు కొట్టుకొని పోయే ప్రమాదం నెలకొని ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు, మంగల పుల్లయ్య,కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గంట లక్ష్మీపతి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముత్యాల గురునాథం,తుళ్ళూరు గోపాల్, పొట్టేపాలెం చంద్రమౌళి, సిఐటియు అనంతసాగరం మండల కార్య దర్శి అన్వర్ బాషా,రైతు సంఘం నాయకులు లక్కు ప్రసాద్, ఉప్పలపాడు మస్తాన్, రాటకొండ పెంచలనాయుడు పాల్గొన్నారు.

దర్గాను పర్యాటకంగా
అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అనుమసముద్రంపేటలో ఎంతో ప్రసిద్ధి చెందిన దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. శుక్రవారం ఏఎస్పేట దర్గాను కలెక్టర్ సందర్శించి, ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాకు సంబంధించిన 9విశేషాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను వక్ఫ్ బోర్డ్ ఈవో హస్సేన్ కలెక్టర్ కు వివరించారు. దర్గా పరిసరాల్లో చెత్తను రోడ్డుపైనే వేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, దర్గా సమీపంలోని ఇళ్లు,లాడ్జీలు,హోటళ్ల నిర్వాహకులు సెప్టిక్ ట్యాంకులు కట్టుకోకుండా కాలువల్లోకి వ్యర్థాలను వదలడంతో చాలా ఇబ్బందికరంగా ఉంటుం దని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయమై సెప్టిక్ ట్యాంకులు లేని వారిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దర్గాను ఆధ్యాత్మికంగా, పర్యాట కంగా అభివృద్ధి చేసేందుకు టూరిజం అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తామని చెప్పారు. దర్గాకు ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వస్తున్న దృష్ట్యా వారికి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా పీడీ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, వక్ఫ్ బోర్డ్ ఈవో హుస్సేన్, తాసిల్దార్ శ్రీరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎస్దాని భాష, సర్పంచ్ జిలాని భాష తదితరులు ఉన్నారు.

కమిషనర్‌ని కలిసిన గిరిజన నాయకులు



విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : నూతనంగా కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా రెండవ సారి వచ్చిన అనూష మేడం ని మర్యాదపూర్వకంగా కలిసిన యానాది సంక్షేమ సంఘం సభ్యులు. యానాది కాలనీలో యానాదులు ఎదురుకొంటున్న తాగునీటి సమస్య గురించి వివరించడం జరిగింది. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా యానాది కాలనీలు అన్నిటికి తాగునీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యానాది సంక్షేమ సంఘం నాయకులు చేవూరు దుర్గాప్రసాద్, మల్లవరపు సీత, పగడాల నాగూర్, జంపాని హరిప్రసాద్, కొమరగిరి తిరుపతి స్వామి, చలంచర్ల పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు